## నయా మాల్

# ‘ప్రో’ గేమర్ల కోసం..




**స్మార్ట్‌ఫోన్** అమ్మకాల్లో చైనా సంస్థ ‘ఐక్యూ’ జోరుమీద ఉంది. ఇటీవలే ‘నియో 9 ప్రో’ పేరుతో ఫ్లాగ్‌షిప్ మోడల్ లాంచ్ చేసింది. డ్యూయెల్ చిప్‌సెట్‌తో వస్తున్న ఈ స్మార్ట్ ఫోన్‌లో ‘స్నాప్‌డ్రాగన్ 8 జెన్2’ ప్రాసెసర్‌తోపాటు ‘క్యూ1’ చిప్‌సెట్‌ను పొందుపరిచారు. 144 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.78 అంగుళాల ఓఎల్‌ఈడీ డిస్‌ప్లే.. మంచి గేమింగ్ అనుభవాన్ని అందిస్తుంది. 5,160 ఎంఏహెచ్ బ్యాటరీ, 120వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌ను అందిస్తున్నారు. దీనివల్ల కేవలం 30 నిమిషాల్లోనే 0 నుంచి 100 శాతం బ్యాటరీని ఛార్జ్ చేసేస్తుంది. 50ఎంపీ నైట్ విజన్ ప్రైమరీ కెమెరాను ఏర్పాటు చేయడం వల్ల.. చీకట్లో కూడా 4కే రిజల్యూషన్‌తో వీడియోలు తీసుకోవచ్చు. వెనకభాగంలోనే మరో 8ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా.. సెల్ఫీ, వీడియో కాల్స్ కోసం 16ఎంపీ ఫ్రంట్ కెమెరా ఏర్పాటు చేశారు. ఇన్ స్క్రీన్ ఫింగర్ ప్రింట్ స్కానర్, ఐఆర్ బ్లాస్టర్, డ్యూయెల్ స్టీరియో స్పీకర్స్.. అదనపు ఫీచర్లు. వివిధ స్టోరేజ్ వేరియంట్లలో లభిస్తున్నది. ధర రూ. 36,999 నుంచి. iqoo.comతోపాటు ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేయవచ్చు.

# రంగేలీ పాడాలి...




**ఇన్‌డోర్ అయినా** అవుట్‌డోర్ అయినా పార్టీ అంటే మ్యూజిక్ ఉండి తీరాల్సిందే. ఫ్యామిలీతో వెళ్లినా ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేసినా ఓ పక్క సౌండ్ బ్యాండ్ బాజా మోగాల్సిందే. అందుకే మనం ఎక్కడికి వెళ్లినా తీసుకెళ్లగలిగే పోర్టబుల్ స్పీకర్లు హాట్ ఫేవరెట్లుగా మారుతున్నాయి. ఇప్పుడు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా ఉంటున్న వీటిని చూసేందుకూ అంతే ఆకర్షణీయంగా తయారు చేస్తున్నాయి వివిధ సంస్థలు. ఇటీవల మార్షల్ సంస్థ ఎంబర్టన్ II పట్ట పేరుతో రూపొందించిన బ్లూటూత్ స్పీకర్ కూడా ఆ కోవలోనిదే. చీకట్లో మెరిసేలా నారింజ రంగుతో పాటు పక్కన ఉడెన్ డిజైన్ వచ్చేలా దీన్ని తీర్చిదిద్దారు. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల కలబోతగా బయటి జాలీ వచ్చింది. దీనిలోపల రెండు అంగుళాలుండే పదివాట్ల ఫుల్‌రేంజ్ స్పీకర్లు రెండు వచ్చాయి. marshallheadphones.com ద్వారా అమ్ముతున్నారు. లిమిటెడ్ ఎడిషన్‌గా తీసుకొచ్చిన దీని ధర రూ.21,999.




# తాళాలు పోవిక...

**మనం** గబుక్కున మర్చిపోయే వాటిలో తాళాలు ముందుంటాయి. ఆ తర్వాతి స్థానాల్లో వ్యాలెట్, ఐడెంటిటీ కార్డు కనిపిస్తాయి. అయితే వీటిని మళ్లీ మళ్లీ మరచిపోకుండా, ఎక్కడ పెట్టామో వెతుక్కోకుండా ఉండేందుకు సాయపడుతుంది ‘కీ స్మార్ట్’ స్మార్ట్ కార్డ్. యాపిల్ ఫోన్ లేదా ట్యాబ్‌లో ఫైండ్ మై ఆప్ ద్వారా ఈ స్మార్ట్ కార్డ్ కనెక్ట్ అవుతుంది. మనం ఆప్‌లో లాస్ట్ ఫౌండ్ చూస్తే ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. బ్లూటూత్‌తో 200 మీటర్ల వరకూ కనెక్ట్ అవుతుంది కనుక, ఆప్ ద్వారా కార్డ్‌ను శబ్దం చేసేలా చేయొచ్చు. అంటే ఇంట్లో ఎక్కడ పెట్టినా సెల్‌ఫోన్ రింగ్ ఇచ్చిన రీతిలో దొరికించుకోవచ్చు అన్నమాట. ఒకసారి చార్జింగ్ పెడితే అయిదు నెలల వరకూ పనిచేస్తుంది. నీళ్ల లాంటివి పడ్డా పాడవుతుందన్న ఇబ్బంది లేదు. సుమారు మూడున్నర వేలు ఖరీదు చేస్తుంది. getkeysmart.com ద్వారా ఆర్డర్ చేసుకోవచ్చు.

# ఓహో గులాబి బ్యాగు..!



**చందమామ** ప్రతిబింబం కూడా మనోహరమే అన్నట్టు.. గులాబీ రూపమూ ఎక్కడున్నా చక్కనైనదే! విరిసీ విరియని ఆ పువ్వును తలపిస్తూ మదిని మురిపించేలా థామ్ బ్రౌనె సంస్థ పెబుల్ గ్రెయిన్ రోజ్ బ్యాగును రూపొందించింది. నలుపు రంగు లెదర్‌తో చేసిన ఈ బ్యాగు, కాడతో ఉన్న రోజా మొగ్గను తలపిస్తుంది. లెదర్ కాడ, రేకలు, ఆకులు ఉన్న ఈ పువ్వు ఆకృతి వెనక భాగంలో జిప్ ఉంటుంది. దాన్ని తీసి సాధారణ బ్యాగులాగే వస్తువులు పెట్టుకుని వాడుకోవచ్చు. బ్యాగు పట్టుకునేందుకు వీలుగా పైన గుండ్రటి హ్యాండిల్ వస్తుంది. హై ఫ్యాషన్ లుక్ కావాలనుకునే వాళ్లకి అదిరిపోయే యాక్సెసరీగా దీన్ని చెప్పొచ్చు. thombrowne.com ద్వారా అమ్ముతున్న ఈ బ్యాగు ధర రూ. 7.16 లక్షలు.